492) శ్రీ

ప॥ నావల్ల నీ కేమున్నది నారాయణ నీవు నన్ను । కావించి రక్షించేవుపకార మింతేకాక ॥

చ॥ సొమ్ము దినబుట్టినట్టిసోమరిబంటేలికకు । ఇమ్ముల సందుకు బ్రతి యేమిసేసీని ।
చిమ్ముచు నాతడు నేమించినపనివాటలలో । వుమ్మడి జేసేటివట్టివూడిగాలేకాక ॥

చ॥ ఆసపడి వచినట్టిఅతిథి బలురాజుకు । రాసిసేసి యేమిచ్చినరతికెక్కీని ।
బేసబెల్లితనమున ప్రియాన నిచ్చకమాడి । మూసి దైన్యపుజేతులమొక్కు లింతేకాక ॥

చ॥ శరణాగతుడ నీకెచ్చట శ్రీవేంకటేశుడ । దొరనై యేమిట సరిదూగగలను ।
ధరలోన నీవు దయదలచి నన్నేలుకోగా । పరగు నీమఱుగున బదుకుదుగాక ॥